# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ. 04.09.2025.**

## వరద నీటిలో కొట్టుకుపోతున్న వ్యక్తిని మరియు గేదె దూడను కాపాడిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు

ఎన్.టి.ఆర్.జిల్లా వత్సవాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలమూరు లంక వరద నీటిలో ఒక మనిషి కొట్టుకుపోతున్నాడని రాబడిన సమాచారం మేరకు వత్సవాయి ఎస్.ఐ. గారు వారి సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని స్థానిక యువకుల సాయంతో వరదలో కొట్టుకుపోతున్న వ్యక్తిని మరియు గేదె దూడను రక్షించడం జరిగింది.

సకాలంలో స్పందించి వ్యక్తి ప్రాణాలను కాపాడిన పోలీస్ వారిని స్థానిక ప్రజలు కొనియాడారు. సదరు వ్యక్తి మరియు అతని కుటుంబ సభ్యులు పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

అతి తక్కువ వ్యవదిలో ప్రాణాలను కాపాడిన పోలీస్ సిబ్బందిని అధికారులు అభినందించారు.

* * *